గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.వెంకటేశ్వర రెడ్డి
సి.ఆర్.పి.సి.లు 2374 మరియు 2304/2019

**ఉమ్మడి ఉత్తర్వు:**

ప్రాజ్ఞ IIవ అదనపు జిల్లా న్యాయమూర్తి, రంగారెడ్డి, ఎల్.బి.నగర్, ఓ.ఎస్. నెం.291/2013లోని ఇ.ఎ.నెం.914/2017లో29-06-2019 ఉత్తర్వును ఎదుర్కొను చూసి సి.ఆర్.పి.నం.2304/2019 దాఖలైనది. సదరు కోర్టు ఓ.ఎస్. నంబరు.291/2013లోని ఐ.ఎ.నెం.732/2016ను ఎదుర్కొనుచూ సి.ఆర్.పి.నెం. 2374/2019 దాఖలైనది.

2. నిర్ధిష్ట పరిహార చట్టం, సెక్షన్ 28 క్రింద, ఇ.ఎక్స్.ఎ-1 క్రింద 09-05-2012 తేదీ గల అమ్మకం ఒప్పందమును రద్దు చేయవలెనని కోరుతూ దాఖలు చేసిన ఐ.ఎ.నెం.914/2017ను విచారణ కోర్టు కొట్టివేసినది. మిగతా అమ్మకం ప్రతిఫలం మొత్తాన్ని జమ చేయుటకు గడువు పొడిగింపు కొరకు, సివిల్ ప్రొసీజర్ కోడ్ (క్లుప్తంగా 'సిపిసి') సెక్షన్ 148 క్రింద మరియు నిర్ధిష్ట పరిహార చట్టం, సెక్షన్ 28 క్రింద విచారణ కోర్టులో వేసిన ఐ.ఎ.నెం.732/2016 స్వీకరించబడినది. ఈ ప్రకారంగా, ఈ రెండు సివిల్ రివిజన్ పిటిషన్లును ప్రతివాదులచే దాఖలు చేయబడినవి.

3. మిగతా క్రయ మొత్తమైన రూ.15,00,000/-లను, డిక్రీ తేదీ నుండి జమ చేయు తేదీ వరకు, సాలుకు 18% వడ్డీతో జమచేయవలెనని, అట్టి మొత్తమునకు ఒక నెలలోగా జమ చేయాలని, లేకుంటే పిటిషన్ కొట్టివేయబడునని, ప్రతివాదిని ఆదేశించుచూ తేది.29-06-2019 గల ఉమ్మడి ఉత్తర్వు ద్వారా ప్రాజ్ఞ IIవ అదనపు జిల్లా న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా ఐ.ఎ.నెం.914/2017 ను కొట్టివేసెను మరియు ఐ.ఎ.నెం.732/2016 స్వీకరించెను.

4. తేది.29-06-2019 ఉమ్మడి ఉత్తర్వు యొక్క పాటించుటలో క్రింది కోర్టులో మొత్తం సొమ్మును జమ చేసెనని వాది యొక్క ప్రాజ్ఞ న్యాయవాది నివేదించ కోరెను. క్రయ దస్తావేజును దాఖలు చేసెను మరియు ఈ కోర్టు యొక్క నిలుపుదల ఉత్తర్వు వలన, ప్రక్రియ నిలుపుదల ఉత్తర్వు వలన, ప్రక్రియ నిలిచిపోయెను.

5. దావా క్రయ ఒప్పందము యొక్క నిర్ధిష్ట అమలు కొరకు ఓ.ఎస్.నెం. 291/2013 దాఖలైంది. అంగీకరించినట్లు గానే 21-03-2013న దావా డిక్రీ అయినది, రెండు వారాలలోగా రూ.15,00,000/-ల మిగతా క్రయ మొత్తాన్ని జమ చేయాలని ఆదేశించుచూ ఏక పక్ష డిక్రీ జారీ చేయబడింది మరియు మిగతా క్రయ మొత్తం అందుకున్న తర్వాత క్రయ దస్తావేజును అమలు చేయాలని కూడాప్రతివాదులు ఆదేశించబడినారు. డిక్రీలో నిర్దేశించినట్లుగా వాది జమ చేయుటలో విఫలుడయ్యాడు. అతను పచ్చ కామెర్లతో వ్యాదిగ్రస్తుడైనట్లు, 01-11-2013 నుండి 05-01-2014 వరకు కామినేనీడ్ ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు, హాస్పిటల్ నుండి బయట పడిన తర్వాత, అధిక రక్తపోటు మరియు మధుమేహంతో ఇంటి కేసరి మతమైపోయినట్లు, వాది యొక్క వాదన, ఆమేరకు అతను వైద్య రికార్డును కూడా దాఖలు చేసెను మరియు అతను తన వకీలును సంప్రతించుటలో కూడా విఫలమైపోయెను చివరిగా, 09-06-2016లో వకీలును సంప్రతించగా, అతనికి డిక్రీ భారీ చేయబడినట్లు మరియు రెండు వారాలలోగా రూ.15 లక్షలు జమ చేయవలెనని ఆదేశించబడినట్లు తెలియవచ్చెను. 853 రోజుల జాప్యమున్నది.

6. గమనించవల్సిన దేమంటే అసలు ప్రతివాది చనిపోయెను మరియు ఆమె చట్టం బద్ధ వారసులు రికార్డులోనికి తీసుకురబడినారు, మరియు వాది ఉద్దేశపూర్వకంగా మొత్తం జమ చేయలేదనియు, వాది ఒప్పందంలోని అతని పాత్రను నిర్వహించటానికి ఒప్పుదలలో లేడనియు మరియు ఏవత్తు వైద్య రికార్డు సృష్టించబడిందనియు వారి యొక్క

వాదన. ఏకైక ప్రతివాది 13-01-2015న చనిపోయెను మరియు సొమ్ము మొత్తాన్ని ఆమె బ్రతికి ఉండగా జమ చేయుటకు ఏ ప్రభుత్వము చేయలేదు. మరియు వాస్తవానికి ఏకైక ప్రతివాది యొక్క చట్టబద్ధ వారసుడు ఐ.ఎ.నెం.732/2016లో నోటీసు అందుకున్న తర్వాతకే దావా గురించి తెలియవచ్చెను.

7. ఇదిలా ఉండగా, ఉత్తర్వులో భాగంగా చేయబడిన వైద్య రికార్డు వాది వ్యాధితో బాధ పడుతున్నట్లు స్పష్టం చేస్తున్నదా, ప్రతివాది నెం.2 రూ.8 లక్షలు తిరిగి ఇవ్వడానికి ముందుకు రాలేదు, ఒకవేళ ఇ.ఎక్స్.ఎ.1ను రద్దు చేసే, ఆ ప్రకారంగా, వాస్తవాల విశ్లేషణ మీదట విచారణ కోర్టు, ఒప్పందమును రద్దు చేయమని ప్రతివాదులు వేసిన ఐ.ఎ.నెం.914/2017 విచారణ కోర్టును కొట్టివేసినది మరియు, వడ్డితో మిగతా మొత్తాన్ని జమ చేయుటకు గడువు పొడిగింపు ఐ.ఎ.నెం.732/2016ను ఆమోదించినది.

8. ప్రతివాది/వాది యొక్క ప్రాజ్ఞ న్యాయవాది ఈ క్రింది తీర్పులపై ఆధార పడెను:

i) కె.కల్పనా సరస్వతి వి.పి.ఎస్.ఎస్.సోమ సుందరం చెట్టియార్[1]

ii) సర్ధార్ మొహర్ సింగ్, పవర్ అటార్నీ కల్గిన మంజిత్ సింగ్ ద్వారా వి. మంగిలాల్ @ మాంగ్తియా[2]

iii) లక్ష్మణ్ బి. దొల్వనీ వి.బి. సురేందర్ గౌడ్

iv) అలీ జాఫర్ వి. వి. వెంకట్ రెడ్డి[4]

9. పై పేర్కొన్న తీర్పులలో పేర్కొన్న సూత్రాలను నేను జాగ్రత్తగా పరిశీలించినాను. సి.పి.సి.లోని సెక్షన్ 148, గడువు పొడిగింపుతో వ్యవరిస్తుంది, మరియు కోర్టు తన వివేచనలో కాలానుగుణంగా అట్టి గడువును మొత్తం మీద 30 రోజులు అధిగమించ కుండా పెంచవచ్చును. నిర్ధిష్ట పరిహార చట్టం, సెక్షన్ 28 (1) సొమ్ము జమ చేయు గడువు పెంపుకు సంబంధించినది. కె.కల్పనా సరస్వతి కేసులో (పైన మొదలు పేర్కొన్నది) షరతుల ప్రకారం అమలు దావాలో, నిర్ధిశిత గడువు దాటి జమ చేయుటకు గడువు

పొడిగించు సంపూర్ణ అధికారము కోర్టుకు కలదు, అని పేర్కొనబడినది. ఇంకా ఏమి చెప్పిందనగా డిక్రీలో జమ చేయకపోతే అను నియమము ఉన్నప్పటికీ, డిక్రీలో నిర్ధేశిత గడువు దాటి, మిగతా క్రయ మొత్తాన్ని చెల్లించుటకు గడువు పొడిగించుటలో కోర్టు అధికారము లేనిది కాదు.

————————————

[1]ఎ.ఐ.ఆర్.1980 ఎస్.సి.512
[2](1997)9 ఎస్.సి.సి.217
[3]2001 లా సూట్ (ఎపి)962
[4](ఎ.ఐ.ఆర్.2012 ఎపి.102)

10. వాస్తవానికి, డిక్రీలో నిర్ధేశించిన గడువులోగా పొడిగించిన, ఈ విషయంలో కోర్టు అనుమతించు పొడిగించిన గడువులోగా వాది-డిక్రీ పొందిన వారు మిగతా క్రయ మొత్తాన్ని జమచేయుట గురించి, 1963, నిర్ధిష్ట ప్రయోజన చట్టం, సెక్షన్ -28 స్పష్టంగా పేర్కొనచున్నది. అందువలన, షరతుల ప్రకారం అమలు కొరకు డిక్రీలో నిర్ధేశించిన మోతాన్ని జమ చేయుటలో కేవలం విఫలత మరియు నిర్ధిష్ట ప్రయోజన చట్టం, సెక్షన్ 28 క్రింద, కోర్టు నిర్ణీత రుణగ్రస్తుడు (జడ్జిమెంట్ డేటార్) ఒప్పందము ఉపసంహరణ హక్కును వినియోగించుకొనప్పుడు కూడా డిక్రీని ప్రభావము లేనిదిగా చేయ జాలదు నిర్ధిష్ట ప్రయోజన చట్టం, సెక్షన్-28 క్రింద, కొనుగోలు సొమ్మును జమ చేయుటకు గడువు పొడిగించుటకు, కోర్టు ఎల్లపుడూ అధికారము కల్గియుండును.

11. అందువలన, ఇది తప్పని సరిగా గరిష్ట కాలపరిమితియైన సి.పి.సి. సెక్షన్-148 క్రింది విధించబడిన 30 రోజులు, అనుసరిస్తుంది, 30 రోజులు దాటి కాలము పొడిగించుట నుండి కోర్టును నిషేధించదు. కాలము పొడిగింపునకు దరఖాస్తు దారుడు సరియైన కేసు రూపింధించినట్లు కోర్టు కనుక తృప్తి చెందినట్లయితే, సి.పి.సి. సెక్షన్ 148తో సంబంధము లేకుండా నిర్ధిష్ట ప్రయోజన చట్టం, సెక్షన్ 28 క్రింద అధికారము

వినియోగంలో కోర్టు ఎల్లపుడూ గడువు పొడిగించవచ్చును. అందుచేత, వడ్డీతోపాటు మిగతా క్రయ మొత్తాన్ని జమ చేయుటకు కాలము పొడిగించుచూ ఐ.ఎ.నెం.732/ 2016ను అనుకూలం గాను, క్రయ ఒప్పందము రద్దు కొరకు ఐ.ఎ.నెం.914/ 2017ను కొట్టివేస్తూ క్రింది కోర్టు అధికార పరిధిలో పొరపాటు చేసినట్లు నాకు కనుపించుట లేదు.

12. ఫలితంగా, సవాలు చేయబడిన ఉత్తర్వులను స్థిర పరుస్తూ రెండు సివిల్ రివిజన్ పిటిషన్లు కొట్టివేయబడినవి. కానీ, ఈ కేసుల పరిస్థితుల దృష్ట్యా, కక్షిదారులు ఎవరి ఖర్చులు వారే భరించుకొనవలెను. ఇతర పిటిషన్లు ఏవైనా ఈ రివిజన్ పిటిషన్లలో ఉంటే అవి ముగించబడినవి.

____________

న్యాయమూర్తి
ఎ.వెంకటేశ్వర రెడ్డి

17-01-2022